TELANGANA RETIRED VETERINARIANS ASSOCIATION

పశు విజ్ఞానము

PASHU VIGNANAMU

Bilingual Quarterly

Vol. 1 Issue: 2 October-December 2025 Hyderabad

Editorial Board

Editor-in-Chief

Dr. K. Kondal Reddy
M.V. Sc., PhD., Post Doc (Japan)
Professor & HOD, Dept. of LPT, and Registrar, (Retd) PVNRTVU, Hyderabad.

Ediors

Dr. Lakshman Mekala
M.V.Sc., PhD, FEMSI., FIAVP,
Professor & HOD, Dept. of Vety.Path and OIC of EM Lab, (Retd) PVNRTVU, Hyderabad


Dr. G. Purushotham
M.V.Sc., PhD
Professor & HOD, Dept. of Vety. Anatomy & Vigilance Officer, Associate Dean (Retd), PVNRTVU, Hyderabad.

Members

Dr. Piedy Sriramulu, M.V.Sc., PhD
Addl. Director of Animal Husbandry (Retd.), Hyderabad.

Dr. P. Suresh, M.V.Sc., PDF (USA)
Former Director-In-Charge & Scientist "G", ICMR-NARFBR, Hyderabad.

President Message



ప్రియమైన పాఠకులందరికీ **దసరా మరియు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు.** మీ ప్రోత్సాహం వల్ల TRVA ద్వారా రూపొందించబడిన E-magazine పశువిజ్ఞానం మొదటి సంచిక విజయవంతంగా తన గమ్యాన్ని చేరింది. అదే ఉత్సాహంతో ఈ రెండవ సంచికను మీ ముందుకు తెస్తున్నాం. ఎప్పటికప్పుడు మీ సూచనలు, సలహాలు పాటిస్తూ ఈ సమాచార సంచికలను నిర్విఘ్నంగా కొనసాగించగలమని ఆశిస్తున్నాము. అలాగే TRVA గౌరవ సభ్యులందరినీ కోరుకునే దేమనగా ప్రతి సభ్యుడు తమ తమ ప్రాంతాలలో అవసరమైన వారికి మన ఈ పశువిజ్ఞానం సంచిక అందుబాటులో నుంచుటకై తగిన కృషి చేసి ఎక్కువ మందికి ఈ సమాచారము చేరునట్లు తోడ్పాటు అందించగలరు.

- Dr. Anantham
President (TRVA)

Editorial

Dear Readers,

It brings us immense joy and a deep sense of purpose to present the **second issue** of *Pashu Vignanam*. Your overwhelming response to the **inaugural issue** has not only encouraged us but has also guided the evolution of this platform. Feedback from dairy farmer, aspiring rural youth, field veterinarian, and para-veterinary worker was especially insightful. We are grateful for your thoughtful suggestions, and we have taken them seriously in shaping this issue.

Our magazine is built on one powerful idea: **knowledge shared is power multiplied**. And when that knowledge flows from experience-rich retired veterinarians to the field and grassroots, its impact is both immediate and enduring.

In This Issue

We begin with a concise **clinical review of vaginal prolapse** in cows and buffaloes—a distressing condition often encountered in the field. The article offers practical insights into its causes, prevention, and management—valuable for both farmers and practicing vets.

One of the focal themes this time is **milk and its future at the village level**. We explore the **value addition of milk** through local processing and entrepreneurship—a sustainable way to enhance rural incomes and reduce wastage. In this context, we critically examine the **import of milk from developed nations**, a trend that risks undermining our local dairy economy and the resilience of our farming communities.

Our issue also sheds light on **zoonotic diseases**, particularly **brucellosis**, which continues to threaten both animal and human health. With increasing interaction between livestock and people, especially in mixed farming households, this disease demands urgent and sustained attention.

Poultry farmers will find a detailed piece on the **emerging challenges in poultry disease management**—from antibiotic resistance to biosecurity gaps—that must be tackled to safeguard both profits and public health.

We are especially proud to present a thought-provoking article on **Artificial Intelligence in veterinary practice**, exploring how emerging technologies are beginning to reshape diagnosis, disease surveillance, and livestock management.

Closely related is our discussion on **precision nutrition**, highlighting how targeted feeding strategies not only improve productivity but also reduce the environmental footprint of livestock farming.

In a sobering read, we also address the **potential spread of Tuberculosis (TB)** in animals—a public health concern that affects both animal health and trade. We call for integrated surveillance and farmer awareness to keep this threat in check.

We conclude with two deeply inspiring articles. The first explores the concept of veterinarians as **guardians of an interconnected world**, underlining the role of the profession in linking animal welfare, environmental health, and human well-being. The second is a tribute to a pioneer: **Aleen Isobel Cust**, the first woman veterinarian in Ireland and England from 1900 onwards. Her courage and legacy continue to inspire generations of veterinarians.

We welcome your thoughts, suggestions, and contributions for future issues. Let this be your magazine—a shared voice for rural health, veterinary wisdom, and agricultural progress.

Warm regards,

– Editorial Team

గ్రామీణ ప్రాంతాలలో పాల మరియు పాడి ఉత్పత్తులకు విలువ జోడింపు

డాక్టర్ కె. కొండల్ రెడ్డి,
విశ్రాంత ఆచార్యులు,
పి.వి.ఎన్.ఆర్.వి. యూనివర్సిటీ

పాలకు విలువ జోడింపు అంటే ముడి పాలను శుద్ధి చేసి చల్లబరిచే ప్రక్రియ, నాణ్యత నిర్ధారణ, కాచుట, పాల ఉత్పత్తులుగా మార్చుట, ప్యాకింగ్, రవాణా మరియు మార్కెటింగ్ చేయటం వంటి పద్ధతుల ద్వారా పాల విలువను, భద్రతను, మరియు నిలువ కాలాన్ని పెంచటం.

విలువ జోడించిన పాల ఉత్పత్తులు కొన్ని దేశీ వెన్న, పెరుగు, మజ్జిగ, నెయ్యి, కుల్ఫీ, ఐస్ క్రీమ్, పనీర్, ఛన్నా (రసగుల్లా, రసమలై, సందేశ్ మొదలైనవి) ఖోవా (గులాబ్ జామూన్, పేడ, బర్ఫీ మొదలైనవి) కలాఖండ్, శ్రీఖండ్, రబడి, బాసుంది, పాయసం మొదలైనవి.

పాలకు విలువ జోడింపు అవసరం ఎందుకు?

భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తిచేసే దేశం. మన దేశంలో సంవత్సరానికి సుమారు 240 మిలియన్ టన్నుల పాలు ఉత్పత్తి అవుతున్నట్లు అంచనా. ఇందులో సుమారు 50% పాలు నెయ్యి మరియు ఇతర దేశీయ పాడి ఉత్పత్తులుగా మారుతున్నాయి. ఇవి ప్రధానంగా హల్వాయిల (మిఠాయి దుకాణదారులు) చేతుల్లోనే ఉంటాయి. కొన్ని పాల ఉత్పత్తులలో 200% వరకు లాభాలు ఉంటాయి.

ఎక్కువ కాలం నిలువ చేయలేని ముడి పాలకు మార్కెట్ లేని పరిస్థితుల్లో ఎక్కువ కాలం నిలువ ఉంచగల పాల ఉత్పత్తులుగా మార్చటం ఒక మంచి లాభసాటి ప్రత్యామ్నాయంగా ఉంటుంది.

పాల విలువ జోడింపు ద్వారా: 1. గ్రామీణ ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. 2. వివాహాలు,వేడుకలు మరియు సమావేశాలు వంటి సందర్భాలలో స్థానిక అవసరాలు తీరతాయి. 3. పాల ఆధారిత భోజన పదార్థాలలో వైవిధ్యత కలుగుతుంది. 4. గ్రామీణ ప్రజలకు ఆహార భద్రత కలుగుతుంది.





అయితే, గ్రామీణ యువతకు పాడి పరిశ్రమ నడిపేందుకు కావాల్సిన నైపుణ్యాలు తక్కువగా ఉంటాయి. అందువల్ల, విలువ జోడిత పాల ఉత్పత్తుల తయారీలో నైపుణ్యాలను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది.

ఒక వ్యక్తి పాడి పారిశ్రామికవేత్తగా ఎదగాలంటే కావాల్సిన లక్షణాలు: 1. నిర్ణయం తీసుకునే శక్తి. 2. సరికొత్త ఆలోచనలు 3. ప్రమాద స్వీకరణ మరియు ఎదుర్కొనే నైపుణ్యం 4. ప్రేరణ 5. సమాచారాన్ని అన్వేషించే చిత్తశుద్ధి. 6. జ్ఞాన స్థాయి మరియు 7. నాయకత్వ లక్షణాలు.

విలువ జోడింపు పాల ఉత్పత్తుల ఎంపికలో పరిగణించవలసిన అంశాలు

అ. నిలువ కాలం (Shelf Life): పాల ఉత్పత్తిని మార్కెట్‌కు తీసుకెళ్లడం ఆలస్యం అయినా పాడవకుండా నిల్వ సామర్థ్యం కలిగి ఉండాలి. ఉదా: నెయ్యి మరియు స్టెరిలైజ్డ్ ఫ్లేవర్డ్ మిల్క్ ఎక్కువ కాలం నిలువ ఉంటాయి. వీటిని కొన్నివారాలు/నెలల వరకు కూడా అమ్ముకోవచ్చు.

ఆ. లాభం: నెయ్యి లాంటి పాల ఉత్పత్తులలో లాభం తక్కువగా ఉండవచ్చు. కానీ స్కిమ్డ్ మిల్క్ వంటి ఉప ఉత్పత్తులను సద్వినియోగం చేస్తే లాభం పెరుగుతుంది.

ఇ. పరికరాలు: పాల ఉత్పత్తుల తయారీకి వాడే పరికరాలు సులభంగా ఉపయోగించే విధంగా ఉండాలి. తక్కువ సాంకేతికత మరియు తక్కువ విద్యుత్ వినియోగంపై ఆధారపడే పరికరాలనే వాడాలి. చేతితో పనిచేయగల పరికరాలు వుండాలి.

ఈ. పారంపరిక మేళవింపుతో ఆధునికత: దేశీయ తయారీ విధానాలను ఆధునిక సాంకేతికతతో మిళితం చేయడంవల్ల నాణ్యత కలిగిన, ఎక్కువ నిల్వ కాలం ఉన్న ఉత్పత్తులను సులభంగా తయారు చేసుకోవచ్చు. ప్రస్తుతం మార్కెట్లో దేశీ పాడి ఉత్పత్తులను తయారుచేయగల యంత్రాలు అందుబాటులోవున్నాయి. ఇవి శ్రమను తగ్గించి మెరుగైన నాణ్యత కలిగిన ఉత్పత్తులను అందించగలవు.

సారాంశం: పాల ఉత్పత్తులకు విలువ జోడించటంవల్ల రైతుకు ఆదాయం పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగవుతుంది. ప్రజలకు పోషకాహారం లభిస్తుంది. ఇది సాధించాలంటే శిక్షణ, సాంకేతిక సహాయం, ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం. ■

దేశీ శాఖాహార పాలు ముద్దు

డా. సి.హెచ్. రమేష్, సంయుక్త సంచాలకులు (విశ్రాంత)

ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారులు భారత్. ఈరోజే కాదు, 1998 సం.నుండి పాల ఉత్పత్తిలో నెంబర్ 1గా ఉంటూ, ప్రపంచ పాల ఉత్పత్తిలో 25% వాటా కలిగి ఉంది. ఈ స్థానం చేరడానికి మన దేశ పాడి రైతుల కృషి ఎంతగానో ఉంది. ఇక పాల వినియోగం విషయానికొస్తే మనదేశంలో 94 శాతం జనాభా పాలు, పాల పదార్థాలను వినియోగిస్తున్నారు, వినియోగం విషయంలో గతంలో ఉన్న పాల వినియోగం 319 గ్రాములు, ప్రస్తుతం 471 గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ తలసరి సగటు పాల లభ్యత కంటే ఎక్కువగా ఉంది. మన దేశ పాల ఉత్పత్తిలో 55% పాలు, ఆవుల ద్వారానే ఉత్పత్తి అవుతున్నాయి. ఎనిమిదిన్నర కోట్ల కుటుంబాలు డైరీ ద్వారా జీవనోపాధి పొందుతున్నాయి. దేశ జిడిపిలో నాలుగు నుండి ఐదు శాతం వాటా డైరీ రంగానిది. డైరీ ఎగుమతుల విలువ 2000 కోట్ల రూపాయలు.

ఇంతటి ప్రాముఖ్యత డైరీ రంగానికి ఉంది. మనదేశంలోనీ పాడిపశువులకు శాఖాహార పశుగ్రాసాలు, దాన అందిస్తూ పాల ఉత్పత్తి చేస్తున్నారు. అందుకే పాలు, పాల పదార్థాలను అత్యంత పవిత్రమైన, సురక్షితమైన, పోషక విలువలు అందించే ఆహారంగా మన దేశ ప్రజానీకం భావిస్తూ ప్రాముఖ్యతనిస్తున్నారు. ఈ సమయంలో అమెరికా, మనదేశ డైరీ రంగంలోనికి ప్రవేశించడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. అమెరికాలో ఆవులు, గుర్రాలు పిల్లులు, కుక్కలు, పందులు, కోళ్లు, చేపలు మొదలగు వాటి జంతువుల మాంసము, వ్యర్థాలు పంది, గుర్రంల యొక్క రక్తము, పశువుల కొవ్వు మొదలగు వాటితో కూడిన దాణాలు వాడడం చేస్తుంటారు. ఇలాంటి మాంసాహార పాల దిగుమతికి మన దేశం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.

"జంతువు ఆధారిత దాణా వాడని ఆవుపాలు "అనే కఠిన ధ్రువీకరణ ఉండాలని మన దేశం పట్టుబడుతూ ఉన్నది ఈ పరిస్థితిలో ఒకవేళ అమెరికా, డైరీ ఉత్పత్తుల్ని మన దేశం దిగుమతి చేసుకుంటే, ఏకంగా ప్రతి సంవత్సరం 1.03 లక్షల కోట్ల రూపాయల నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని SBI విశ్లేషించింది. ఇక్కడ మార్కెట్లో రైతుల పాలు, పాల ఉత్పత్తులు చౌకగా అమ్మాల్సి వస్తుంది. తద్వారా డైరీ మీద జీవనోపాధి పొందుతున్న ఎనిమిదిన్నర కోట్ల కుటుంబాల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంది. "మాంసాహార పాలు మన దేశంలోనికి దిగుమతి కాకుండా మన ప్రభుత్వం చేసే కృషికి మనందరం సహకరిద్దాం". ■

చూడి గేదెలో యోని జారుట
(Pre-Partum Prolapse of Vagina in Pregnant Buffaloe)

డా. చిర్రా సుధాకర్ రెడ్డి
విశ్రాంత సహాయ సంచాలకులు

ఊరి నుండి శ్రీను ఫోన్ చేశాడు. "సార్ మీరు ఎక్కడ ఉన్నారు. ఇంటికి పోతే కనిపించలేదు." అన్నాడు. "నేను ఈ రోజే సిటీ కి వచ్చాను. ఏమిటి విషయం" అన్నాను.

నాలుగు రోజుల క్రితం అంగట్లో ఒక గేదెను తెచ్చాను. ముర్రా గేదె. నిండు చూడి. ఇంకో 4-5 రోజుల్లో ఈనుతుందని అన్నారు. గతంలో 2-3 ఈతలు ఈనిందని చెప్పారు. సంగతి ఏమిటంటే గేదె పడుకున్నప్పుడు మానము ద్వారా ఎర్రని బంతి లాగా బయటకు వస్తున్నది. నిలబడినప్పుడు లోనికిపోతున్నది. గుడ్లమాయ గాని వస్తదేమోనని వాళ్ళు వీళ్ళు అంటున్నారు. భయమనిపిస్తున్నది. తొంబై ఐదు వేలు పెట్టి కొనుక్కొచ్చాను. మీ సలహా కొరకు ఫోన్ చేస్తున్నాను అన్నాడు ఆదుర్దాగా.

విషయం అర్థమైంది. 3-4 ఈతలు పడిన గేదెలలో పలు కారణాలవలన, చూడి చివరి 1-2 నెలల్లో ఇలాగ యోని జారుట (Vaginal Prolapse) రావటం కొన్ని సందర్భాలలో జరుగుతుంది. ఒక్కోసారి గర్భాశయ గ్రీవము (Cervix) యోని (Vagina) తోపాటు క్రిందికి జారటం (prolapse) అవుతుంది. తదుపరి అట్టి భాగాలు గాయపడి (Injure) చీలిక (Laceration) అవుతే వాపు వచ్చి లోనికి పోక బయట వ్రేలాడుతూ రక్త స్రావం కూడా జరిగే అవకాశం ఉంది.

ఇలా ఈతకు ముందు యోని జారటానికి (Pre Partum Prolapse) కు పలు కారణాలు ఉండవచ్చును. హార్మోనల్ (Harmonal) సమతుల్యత లోపించుట, ఉదర కుహరంలో అధిక ఒత్తిడి (Intra Abdominal Pressure), దూడను బాగా పెంచడం, కటి (pelvic) కండరాల బలహీనత, కాల్షియమ్ లోపం తదితర కారణాలు అయి ఉంటుంది.

శ్రీను ఆదుర్దా గమనించి ఈ క్రింది విషయాలు పాటించాల్సిందిగా సూచించాను.

1. బయటకు వచ్చిన ప్రోలాప్స్ 1% డెటాల్ లోషన్‌తో శుభ్రపరిచి ఈగలు వాలకుండా "Topicure" స్ప్రే (Spray) చేయడం.
2. "Tonophosphon" Injection రోజు 10 ml కండరానికి (I/m) ఇప్పించడం. (కటి కండరాల బలోపేతానికి)
3. పశువు ముందు భాగం నిలబడినా, పడుకున్నా వెనుక భాగం కంటే 6"-8" దిగువన (Down) ఉండేటట్లు కట్టేయడం.



4. సంచార పశు వైద్య శాల (Mobile Veterinary Clinic) కి 1962కు ఫోన్ చేసి వారి ద్వారా తగు చికిత్స చేయించడం.

రెండో రోజుపై విషయాలు పాటిస్తూ గేదెను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు చెప్పాడు.

మూడో రోజు ఉదయం 9 గంటలప్పుడు శ్రీను మళ్ళీ ఫోన్ చేశాడు. గేదె మామూలుగా ఈనిందని ఆనందంగా చెప్పాడు.

ఇంకో 2-3 రోజులు జాగ్రత్తగా గమనించవల్సిందిగా సూచించాను. ఒక్కోసారి గర్భాశయం జారుట (Uterine Prolapse) అవకాశం ఉండవచ్చు.

మొత్తంమీద గేదె ఏ అవాంతరం లేకుండా బయట పడినందులకు శ్రీనుతోపాటు నేను కూడా ఉప శాంతి పొందాను. ■

పాఠకుల స్పందన

మొదటగా, ఒక మంచి ఆలోచన కార్య రూపం దాల్చడానికి తోడ్పడిన అందరికీ అభినందనలు. సంఘం ఏర్పాటే ఒక హర్షించదగ్గ పరిణామం అయితే, ఒక మ్యాగజీన్ విడుదల చేయడం అనేది ఇంకా గొప్ప ప్రయోజనాలను చేకూర్చే ఒక గొప్ప సాధనం.

మీ సంచిక చదివాను. ఇలాంటి ప్రయత్నాలు ఉత్తర భారత దేశంలో, ప్రత్యేకించి పంజాబ్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో ఇప్పటికే పశు పోషకుల జీవితాల్లో ఒక భాగం అయిపోయాయి. మీ ప్రయత్నం కూడా అంతటి స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అందులో భాగంగా, కొన్ని సూచనలు (నాకు తోచినవి) చెప్పదలచుకున్నాను.

1) ప్రతీ విభాగానికి (సెగ్మెంట్) అంటే, పౌల్ట్రీ, డైరీ, పిగ్గరీ లాంటి విభాగాలకు ఒక పేజీని కేటాయించడం.

2) ప్రతీ విభాగంలో ఒక విషయం మీద ఒక సీరీస్ నడిపించడం కొంత లోతైన అవగాహన రైతులకి కల్పించినట్టు అవుతుంది.

3) ప్రత్యేకించి ఒక పేజీ ప్రభుత్వ పరంగా నడుస్తున్న ప్రస్తుత పథకాలు మరియు వాటి మీద విశ్లేషణ/ మార్పులు / ఇబ్బందుల గురించి చేర్చగలిగితే బాగుంటుందని నా అభిప్రాయం.

చివరగా, ఒక మంచి ప్రయత్నాన్ని అభినందిస్తూ, మా అందరి సహాయ సహకారాలు మీ ప్రయత్నానికి తోడుగా ఉంటాయని తెలుపుతూ..

సెలవు.

మీ
ప్రతాప్ రెడ్డి (పాడి రైతు)
ఆరుట్ల గ్రామం, రంగారెడ్డి

పశు పోషణలో కృత్రిమ మేధస్సు (Artificial Intelligence) పాత్ర

సేకరణ/ సమీకరణ:
డా. సుధాకర్ రావు లంకా
విశ్రాంత సంయుక్త సంచాలకులు ప.సం. శాఖ

AI అంటే కృత్రిమ మేధస్సు (Artificial Intelligence). ఇది కంప్యూటర్లు, యంత్రాలు మనిషిలా ఆలోచించే, నేర్చుకునే మరియు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కలిగిన సాంకేతికత.

పశు పోషణలో కృత్రిమ మేధస్సు (AI) కీలక పాత్ర పోషిస్తోంది, ముఖ్యంగా పశువుల ఆరోగ్యం, ఉత్పాదకత, మరియు నిర్వహణను మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. దీనివల్ల రైతులు మెరుగైన ఫలితాలను సాధించవచ్చు. AI సహాయంతో పశువుల శరీర ఉష్ణోగ్రత, కదలికలు, శ్వాస రేటు మరియు ఆహారపు అలవాట్లను పర్యవేక్షించవచ్చు. ఈ సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా, వ్యాధులు ప్రారంభ దశలోనే గుర్తించబడతాయి, తద్వారా సకాలంలో చికిత్స అందించవచ్చు.

AI-ఆధారిత వ్యవస్థలు పశువుల పాల ఉత్పత్తిని రోజువారీగా పర్యవేక్షించి, పాల నాణ్యతలో వచ్చే మార్పులను గుర్తించగలవు. ఇది రైతులకు ఏ పశువు ఎక్కువ పాలు ఇస్తుందో, లేదా ఏ పశువుకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయో తెలియజేస్తుంది.

AI పశువుల గర్భధారణ చక్రాన్ని విశ్లేషిస్తుంది. ఏ సమయంలో కృత్రిమ గర్భధారణ (AI) చేస్తే మంచి ఫలితాలు వస్తాయో సూచించగలదు. ఇది సంతానోత్పత్తి రేటును పెంచడానికి సహాయపడుతుంది.

పశువులకు సరైన పోషణ అందించడానికి AI సహాయపడుతుంది. వాటి బరువు, వయస్సు, మరియు పాల ఉత్పత్తిని బట్టి ఎంత దాణా ఇవ్వాలో ఇది సూచిస్తుంది. ఇది దాణా ఖర్చులను తగ్గించడంలో సహాయపడుతుంది.

పశువుల ప్రవర్తనలో ఏమైనా మార్పులు వస్తే (ఉదాహరణకు, సాధారణం కంటే ఎక్కువ కదలడం లేదా కూర్చోవడం), AI దానిని గుర్తించి, ఆ మార్పులకు కారణాలను విశ్లేషించగలదు.

AI సాంకేతికతను పశు పోషణలో ఉపయోగించడానికి అనేక ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయి.

సెన్సార్లు (Sensors) మరియు వాటి రకాలు

ధరించగలిగే సెన్సార్లు (Wearable Sensors): పెద్ద స్థాయి ఫామ్‌లలో వాడే ఖరీదైన సెన్సార్‌లకు బదులుగా, చిన్న రైతుల కోసం సరసమైన ధరలలో కొన్ని ధరించగలిగే సెన్సార్లు అందుబాటులో



ఉన్నాయి. అవి పశువుల కదలికలు, శరీర ఉష్ణోగ్రత, విశ్రాంతి సమయం మరియు ఇతర ఆరోగ్య సంబంధిత డేటాను సేకరిస్తాయి. ఈ డేటా బ్లూటూత్ లేదా లోకల్ నెట్‌వర్క్ ద్వారా రైతు స్మార్ట్ ఫోన్‌లోని యాప్‌కు పంపబడుతుంది. తద్వారా పశువుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించవచ్చు.

గర్భధారణ నిర్ధారణ సెన్సార్ : ఇది చిన్న, చేతిలో ఇమిడే పరికరం. పశువుల యోనిలో దీనిని చొప్పించడం ద్వారా, ఈ పరికరం హార్మోన్ల స్థాయిలను కొలుస్తుంది. AI సాంకేతికత ఈ డేటాను విశ్లేషించి, పశువు గర్భవతిగా ఉందా లేదా అని కొద్ది నిమిషాల్లోనే ఫలితాన్ని అందిస్తుంది. ఈ పరికరం ఖర్చు తక్కువగా ఉండటం వలన చిన్న రైతులు కూడా కొనుగోలు చేయవచ్చు

నెక్ సెన్సార్లు (Neck Sensors): పశువుల మెడకు అమర్చబడే ఈ సెన్సార్ల ద్వారా కదలికలు, మేత మేసే సమయం, మరియు శ్వాస రేటు వంటి సమాచారం సేకరిస్తారు.



యాంకిల్ సెన్సార్లు (Ankle Sensors): కాళ్ళకు అమర్చబడే ఈ సెన్సార్ల ద్వారా పశువులు ఎంత దూరం నడిచాయి, అవి పడుకుని ఉన్న సమయం వంటి వివరాలను తెలుసుకోవచ్చు.

రిమోట్ సెన్సార్లు (Remote Sensors): వీటిని పశువులకు దూరంగా ఉన్నా, వాటి ఉష్ణోగ్రత మరియు శబ్దాలను గుర్తించడానికి ఉపయోగిస్తారు.

పోర్టబుల్ సెన్సార్లు (Portable Sensors): పెద్ద మరియు ఖరీదైన సెన్సార్లకు బదులుగా, చిన్న రైతుల కోసం పోర్టబుల్ సెన్సార్లు అందుబాటులో ఉన్నాయి. ఈ సెన్సార్లను పశువుల మెడకు లేదా కాళ్ళకు తాత్కాలికంగా అమర్చవచ్చు. ఈ సెన్సార్లు పశువుల కదలికలు, శరీర ఉష్ణోగ్రత మరియు ఇతర కీలక డేటాను సేకరిస్తాయి. ఈ డేటాను మొబైల్ ఫోన్‌కు బ్లూటూత్ ద్వారా పంపించి, యాప్‌లో విశ్లేషించవచ్చు.




కెమెరాలు మరియు కంప్యూటర్ విజన్ (Cameras and Computer Vision): పశువుల ప్రవర్తనను, వాటి శరీర పరిస్థితిని పర్యవేక్షించడానికి కెమెరాలను ఉపయోగిస్తారు. AI-ఆధారిత కంప్యూటర్ విజన్ టెక్నాలజీ ఈ చిత్రాలను, వీడియోలను విశ్లేషించి, ఆరోగ్య సమస్యలను గుర్తించగలదు.

డ్రోన్లు (Drones%): పెద్ద ఫామ్‌లలో, డ్రోన్‌లను ఉపయోగించి పశువుల సమూహాన్ని పర్యవేక్షిస్తారు. డ్రోన్‌లోని కెమెరాలు, థర్మల్ సెన్సార్లు పశువుల ఆరోగ్యాన్ని, వాటి కదలికలను ట్రాక్ చేయగలవు. ఈ ఉపకరణాల నుండి సేకరించిన డేటాను విశ్లేషించడానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌లు మరియు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌లను



ఉపయోగిస్తారు. ఇవి రైతులకు సులభంగా అర్థమయ్యే విధంగా సమాచారాన్ని అందిస్తాయి

పోర్టబుల్ స్కానింగ్ పరికరాలు (Portable Scanning Devices): పశువుల గర్భధారణకు, ఆరోగ్యాన్ని తనిఖీ చేయడానికి కొన్ని సులభమైన స్కానింగ్ పరికరాలు ఉన్నాయి. ఈ పరికరాలు సాధారణంగా పెద్ద స్కానర్ల కంటే తక్కువ ఖర్చుతో ఉంటాయి మరియు వీటిని సులభంగా ఒక చోటు నుండి మరొక చోటుకు తీసుకువెళ్లవచ్చు. కొన్ని పరికరాలు నేరుగా మొబైల్ ఫోన్‌కు కనెక్ట్ అయి, ఫలితాలను ఫోన్ స్క్రీన్‌పై చూపిస్తాయి. ఇవి పశువుల గర్భధారణ స్థితిని ప్రాథమికంగా నిర్ధారించడానికి మరియు కొన్ని అంతర్గత ఆరోగ్య సమస్యలను గుర్తించడానికి సహాయపడతాయి.



పాకెట్-సైజ్ స్కాన్ పరికరాలు (Pocket-sized Scan Devices): పశువుల ఆరోగ్యాన్ని, గర్భధారణను తనిఖీ చేయడానికి చిన్న, చేతిలో ఇమిడే స్కాన్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పరికరాలు పెద్ద, ఖరీదైన స్కాన్‌లంత అధునాతనమైనవి కానప్పటికీ, అవి కీలక సమాచారాన్ని అందిస్తాయి. వీటిని నేరుగా ఫోన్‌కు కనెక్ట్ చేసి ఫలితాలను చూడవచ్చు.

పోర్టబుల్ అల్ట్రాసౌండ్ స్కానర్ : ఇది సాధారణంగా పశువుల ఆరోగ్యం మరియు పునరుత్పత్తి సమస్యలను గుర్తించడానికి ఉపయోగించబడుతుంది. చిన్నగా మరియు తేలికగా ఉండే ఈ స్కానర్‌లు మొబైల్ ఫోన్ లేదా టాబ్లెట్‌కు కనెక్ట్ అవుతాయి. AI ఈ అల్ట్రాసౌండ్ చిత్రాలను విశ్లేషించి, గర్భధారణ స్థితి, పిండం పెరుగుదల లేదా ఇతర అంతర్గత ఆరోగ్య సమస్యలను గుర్తించడంలో సహాయపడుతుంది.

ఆటోమేటెడ్ ఫీడర్లు (Automated Feeders): పెద్ద ఫామ్‌లలో ఉపయోగించే అధునాతన యంత్రాలతో పోలిస్తే, చిన్న రైతులకు అనుకూలంగా ఉండే కొన్ని ఆటోమేటెడ్ ఫీడర్లు ఉన్నాయి. ఈ పరికరాలు పశువుల బరువు, వయస్సు, మరియు పాల ఉత్పత్తిని బట్టి సరైన దాణా మోతాదును నిర్ణయించి, అందిస్తాయి. ఇది దాణా వృథాను తగ్గిస్తుంది, మరియు ప్రతి పశువుకు సరిపడా పోషణ అందుతుంది. ఈ పరికరాలు భారతదేశంలోని చిన్న రైతులకు వారి పశు పోషణను మరింత సమర్థవంతంగా మరియు లాభదాయకంగా నిర్వహించడానికి సహాయపడతాయి.

శబ్ద విశ్లేషణ పరికరం (Sound Analysis Device) : ఈ పరికరం పశువుల దగ్గు, శ్వాస లేదా ఇతర శబ్దాలను రికార్డు చేస్తుంది. AI సాంకేతికత ఈ శబ్దాలను విశ్లేషించి, వాటిలో ఏవైనా అనారోగ్య సంకేతాలు ఉన్నాయేమో గుర్తించగలదు. ఉదాహరణకు, శ్వాసలో ఏదైనా మార్పును AI గుర్తించినట్లైతే, అది ఊపిరితిత్తుల వ్యాధిగా అనుమానించి రైతుకు ముందస్తు హెచ్చరిక చేస్తుంది. ఈ పరికరాలన్నీ చిన్న రైతులు తక్కువ ఖర్చుతో మరియు సులభంగా పశు పోషణను నిర్వహించుకోడానికి, తద్వారా వారి ఆదాయాన్ని పెంచుకోవడానికి సహాయపడతాయి.

ఐ-డిష్ (i-Dish) పరికరం: ఇది ఒక AI-ఆధారిత ఆహారమిచ్చు పరికరం. ఇది ప్రతి పశువుకు దాని అవసరాలను బట్టి ఆహారాన్ని అందిస్తుంది. పశువులకు అధికంగా లేదా తక్కువగా మేత ఇవ్వకుండా, ఖచ్చితమైన మోతాదులో మేతను అందిస్తుంది. ఈ డేటాను సేకరించి, ప్రతి పశువు యొక్క పోషణ మరియు ఆరోగ్యం గురించి సమాచారాన్ని అందిస్తుంది.

థర్మల్ ఇమేజింగ్ కెమెరాలు: ఈ కెమెరాలను పశువుల పాకలలో ఏర్పాటు చేస్తారు. ఇవి పశువుల శరీర ఉష్ణోగ్రతలో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే గుర్తిస్తాయి. అధిక జ్వరం ఉన్నట్లు గుర్తించినట్లయితే, అది వ్యాధికి సంకేతం కావచ్చు, కాబట్టి AI వ్యవస్థ వెంటనే రైతుకు అలెర్ట్ పంపిస్తుంది. దీనివల్ల వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, చికిత్స చేయవచ్చు.



ఇండస్ చిప్ (Indus Chip): ఇది భారతదేశంలో అభివృద్ధి చేసిన ఒక ప్రత్యేకమైన మైక్రో చిప్ ఇది దేశీయ పశువుల జాతులైన గిర్, సహీవాల్, రాఠీ వంటి వాటి జన్యు సమాచారాన్ని విశ్లేషిస్తుంది. ఈ చిప్ సహాయంతో పాల ఉత్పత్తి, రోగ నిరోధక శక్తి మరియు పునరుత్పత్తి లక్షణాలను కలిగి ఉన్న పశువులను గుర్తించి, వాటిని సంతానోత్పత్తికి ఎంపిక చేస్తారు. ఇది దేశీయ జాతుల అభివృద్ధికి చాలా ఉపయోగపడుతుంది.



AI-ఆధారిత మొబైల్ యాప్‌లు (AI-based Mobile Apps) **మరియు సాఫ్ట్‌వేర్:** ఇది అతి తక్కువ ఖర్చుతో కూడిన మరియు సులభంగా అందుబాటులో ఉన్న AI పరిష్కారం. స్మార్ట్‌ఫోన్ ఉన్న ఏ రైతు అయినా ఈ యాప్‌లను ఉపయోగించవచ్చు. పశువుల ఆరోగ్యం, దాణా, పునరుత్పత్తి మరియు పాల ఉత్పత్తికి సంబంధించిన సమాచారాన్ని నమోదు చేయడానికి ఈ యాప్‌లు వీలు కల్పిస్తాయి. ఈ యాప్‌లు ఆ డేటాను విశ్లేషించి, వ్యాధుల సంకేతాలను గుర్తించడం, దాణా అవసరాలను అంచనా వేయడం మరియు గర్భధారణకు సరైన సమయాన్ని సూచించడం వంటి సలహాలను ఇస్తాయి.

పశు వైద్య మిత్ర: ఈ యాప్ పశువుల యజమానులు తమ పశువుల ఆరోగ్య స్థితి, దాణా, పాల ఉత్పత్తి మరియు గర్భధారణ వివరాలను నమోదు చేయడానికి వీలు కల్పిస్తుంది. నమోదు చేసిన డేటాను AI విశ్లేషించి, ఏ పశువుకు చికిత్స అవసరమో, లేదా ఏ పశువుకు ప్రత్యేకమైన పోషణ ఇవ్వాలో సూచిస్తుంది. ఇది రైతులకు పశువుల మందను సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది.

భారతదేశంలో AI-ఆధారిత పశుపోషణ పరికరాలను అందుబాటులోకి తెస్తున్న కొన్ని ప్రముఖ కంపెనీలు మరియు స్టార్టప్‌లు ఇక్కడ ఉన్నాయి. ఈ సంస్థలు సాంకేతికతను రైతులకు చేరువ చేసి, పశుపోషణ రంగాన్ని ఆధునీకరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

1. స్టెలాప్స్ (Stellapps) https://www.stellapps.com/

స్టెలాప్స్ ఒక ప్రముఖ అగ్రిటెక్ స్టార్టప్. ఇది డెయిరీ ఫామ్‌ల కోసం ప్రత్యేకంగా AI మరియు IoT (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) సాంకేతికతలను ఉపయోగిస్తుంది. పశువుల మెడకు అమర్చే సెన్సార్ల ద్వారా పాల ఉత్పత్తి, ఆరోగ్యం, మరియు

సంతానోత్పత్తికి సంబంధించిన డేటాను సేకరిస్తుంది. ఈ డేటాను వారి స్మార్ట్‌మ (SmartMoo) అనే యాప్ ద్వారా రైతులకు అందిస్తుంది. ఇది రైతులు తమ పశువుల నిర్వహణపై మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.

2. నితారా (NITARA) NITARA | Building AI Led Smart Dairy Farming Platforms | India

నితారా (NITARA) అనేది AI-ఆధారిత పశు పోషణకు సమగ్ర పరిష్కారాన్ని అందించే ఒక సంస్థ. నితారా డేటాను, టెక్నాలజీని ఉపయోగించి పశువుల ఆరోగ్యం, సంతానోత్పత్తి మరియు పాల ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. ఈ కంపెనీ "సెమెన్ స్కానింగ్" వంటి పేటెంట్ టెక్నాలజీలను ఉపయోగిస్తుంది, ఇది కృత్రిమ గర్భధారణను మరింత సమర్థవంతంగా చేస్తుంది. ఇది చిన్న రైతులకు, పశు వైద్యులకు ఉపయోగపడుతుంది.

ఈ సంస్థ 870కి పైగా గ్రామాలలో పనిచేస్తుంది, 400,000కు పైగా పశువులను నిర్వహిస్తుంది మరియు 13 + భాషలలో 270కి పైగా సేవా ప్రదాతలకు మద్దతు ఇస్తుంది. నితారా రైతులు, పశు వైద్యులు, పాలు సేకరించేవారు, జెనెటిక్స్ కంపెనీలు మరియు ప్రభుత్వ సంస్థలు వంటి అనేక రకాల భాగస్వాములకు సేవలు అందిస్తుంది.

ఈ ప్లాట్‌ఫారమ్ అనేక రంగాలలో AI-ఆధారిత పరిష్కారాలను అందిస్తుంది. AI, మెషిన్ లెర్నింగ్ మరియు బిగ్ డేటా అనలిటిక్స్ ద్వారా పాడి పరిశ్రమను లాభదాయకంగా మరియు సుస్థిరంగా మార్చడమే నితారా లక్ష్యం. డెయిరీ ఫార్మింగ్‌ను డిజిటలైజ్ చేయడానికి నితారా అంబుజా సిమెంట్ ఫౌండేషన్ వంటి సంస్థలతో భాగస్వామ్యం చేసుకుంది.

3. ఏరీట్ (Areete) https: //www.areete.org ఏరీట్.ఏఐ (Areete.ai) అనేది పశువుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి AIని ఉపయోగించే సంస్థ. "ఆయుష్మాన్ కౌఫిట్" (Ayushman Cowfit) అనే వారి AI-ఆధారిత పరిష్కారం పశువుల ఆరోగ్యాన్ని, మంద నిర్వహణను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది. ఇది భారతదేశంలోని పశువుల జాతులను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేయబడింది.

4. ఈఫీడ్ (eFeed) eFeed: ఈఫీడ్ (eFeed) అనేది పశు పోషణను అత్యుత్తమంగా చేయడానికి AIని ఉపయోగించే ఒక అగ్రిటెక్ సంస్థ. ఈఫీడ్ వారి వెట్‌వాంటేజ్ (Vet Vantage) అనే AI-ఆధారిత వేదిక (platform) తో పశువులకు సరియైన పోషణను అందిస్తుంది. ఈ పరిజ్ఞానం పశువుల దాణా ఖర్చులను తగ్గించడానికి మరియు పాల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఈ సంస్థలు, చిన్న మరియు పెద్ద రైతులకు AI టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, భారతీయ పశుపోషణ రంగాన్ని మరింత లాభదాయకంగా మరియు ఆధునీకరించేందుకు కృషి చేస్తున్నాయి.

చిన్న జీవాల (గొర్రెల, మేకల) పెంపకంలో AI:



AI సాంకేతికత చిన్న జీవాల పెంపకాన్ని సమర్థవంతంగా మారుస్తుంది. AI-ఆధారిత కెమెరాలు మరియు సెన్సార్‌లు జీవాల ఆరోగ్యం, కదలికలు, శరీర ఉష్ణోగ్రత మరియు ఆహారపు అలవాట్లను నిరంతరం గమనిస్తాయి. ఇది అనారోగ్య జంతువులను త్వరగా గుర్తించడానికి సహాయపడుతుంది. AI అల్గోరిథమ్‌లు జంతువుల పెరుగుదల మరియు పునరుత్పత్తి చక్రాలను అంచనా వేస్తాయి, తద్వారా పెంపకాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే, మేత వృథాను తగ్గించి, ఖర్చులను గణనీయంగా ఆదా చేస్తాయి. జంతువుల ప్రవర్తనలో అసాధారణ మార్పులను AI వెంటనే గుర్తించి రైతులకు హెచ్చరికలు పంపిస్తుంది. దీనివల్ల వ్యాధులు వ్యాపించకుండా ముందుగానే నివారించవచ్చు. AI విశ్లేషణల ఆధారంగా రైతులు తమ పశుపోషణ గురించి సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు, తద్వారా దిగుబడిని మరియు లాభాలను పెంచుకోవచ్చు.



కోళ్ల పెంపకంలో AI : AI సాంకేతికత కోళ్ల పెంపకాన్ని మరింత లాభదాయకంగా మరియు సమర్థవంతంగా చేస్తుంది. AI కెమెరాలు, సెన్సార్‌లు కోళ్ల ఆరోగ్య స్థితిని మరియు కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తాయి. అనారోగ్య లక్షణాలు కనిపిస్తే రైతులకు త్వరగా హెచ్చరికలు పంపుతాయి. AI వ్యవస్థలు కోళ్ల షెడ్‌లలో ఉష్ణోగ్రత, తేమ మరియు గాలి నాణ్యతను స్వయంచాలకంగా నియంత్రిస్తాయి, కోళ్లకు సరైన వాతావరణాన్ని అందిస్తాయి. కోళ్ల వయస్సు మరియు బరువు ఆధారంగా వాటికి అవసరమైన పోషకాలను AI అల్గోరిథమ్‌లు లెక్కిస్తాయి. దీనివల్ల మేత వృథా తగ్గుతుంది మరియు ఖర్చులు ఆదా అవుతాయి. ఆధునిక కోళ్ల ఫారమ్‌లలో, గుడ్ల సేకరణ, షెడ్ల శుభ్రత వంటి పనుల కోసం AI-ఆధారిత రోబోలను ఉపయోగిస్తున్నారు, ఇది శ్రమను మరియు సమయాన్ని తగ్గిస్తుంది. భారతదేశంలో eFeed మరియు Stellapps వంటి అంకుర సంస్థలు చిన్న మరియు మధ్య తరహా రైతుల కోసం స్మార్ట్ సెన్సార్‌లు మరియు డేటా విశ్లేషణ సేవలను అందిస్తున్నాయి. ఈ సాంకేతికత ద్వారా భారతీయ కోళ్ల పరిశ్రమ మరింత లాభదాయకంగా మరియు స్థిరంగా మారుతోంది.

చిన్నకారు రైతులకు ప్రయోజనాలు: ఈ పరికరాలు ఉపయోగించడానికి చాలా సులభం. దీనికి సాంకేతిక పరిజ్ఞానం పెద్దగా అవసరం లేదు. పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టలేని చిన్నకారు రైతులకు ఈ పరికరాలు సరసమైన ధరలో లభిస్తాయి. ఈ పరికరాల సహాయంతో పశువుల ఆరోగ్యంపై నిఘా ఉంచడం వల్ల, వ్యాధులు మరియు ఇతర సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, చికిత్స చేయవచ్చు. ఇది పాల ఉత్పత్తిని మరియు పశువుల సంఖ్యను పెంచడానికి సహాయపడుతుంది. ఈ పరికరాలు రైతులను మరింత నైపుణ్యంతో మరియు సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడతాయి, తద్వారా వారి ఆర్థిక స్థితి కూడా మెరుగుపడుతుంది.

కొన్ని సమస్యలు:

1. AI-ఆధారిత పరికరాలు మరియు సాంకేతికతలు ఇప్పటికీ కొంత ఖరీదైనవిగా ఉన్నాయి. చిన్నకారు రైతులు, ఆర్థికంగా బలహీనంగా ఉండటం వల్ల, ఈ పరికరాలను కొనుగోలు చేయడం కష్టంగా ఉంటుంది.

రుణ సదుపాయాలు మరియు ప్రభుత్వ సబ్సిడీలు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని పొందడానికి చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

2. సాధారణ అక్షరాస్యత తక్కువగా ఉండటం వలన చాలా మంది రైతులకు ఈ పరికరాలను ఎలా ఉపయోగించాలో, వాటి డేటాను ఎలా అర్థం చేసుకోవాలో తెలియదు. డిజిటల్ అక్షరాస్యత లేకపోవడం వలన చాలా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ మరియు స్మార్ట్ ఫోన్‌ల వాడకం తక్కువ. ఇంటర్నెట్ సరిగా పనిచేయని ప్రదేశాల్లో AI-ఆధారిత యాప్‌లు మరియు క్లౌడ్ ఆధారిత సేవలు సరిగ్గా పనిచేయవు.

3. AI-ఆధారిత పరికరాలు సరిగ్గా పనిచేయడానికి నిరంతర విద్యుత్ అవసరం. చాలా గ్రామీణ ప్రాంతాల్లో తరచుగా విద్యుత్ కోతలు ఉంటాయి, దీని వలన పరికరాలు పనిచేయడం ఆగిపోతుంది. ఈ పరికరాలకు నిరంతర ఇంటర్నెట్ కనెక్టివిటీ అవసరం. కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో 4G/5G నెట్‌వర్క్ సరిగా అందుబాటులో ఉండదు, దీని వలన డేటా బదిలీ (data transfer) మరియు నిజ సమయ పర్యవేక్షణ (Real time monitoring) కష్టంగా మారుతుంది.

4. రైతుల పశు పోషణకు సంబంధించిన సున్నితమైన డేటా సేకరించబడుతుంది. ఈ డేటాను కంపెనీలు ఎలా ఉపయోగిస్తాయి, ఎక్కడ నిల్వ చేస్తారు, అనేది రైతులు తెలుసుకోవడం కష్టం. హ్యాకర్ల నుండి డేటాకు రక్షణ కల్పించడం కూడా ఒక సమస్యే. డేటా చోరీ జరిగే అవకాశం ఉంది.

ఈ సమస్యలను అధిగమించడానికి, ప్రభుత్వాలు, ప్రైవేట్ కంపెనీలు, మరియు పరిశోధనా సంస్థలు కలిసి పనిచేయాలి. అందుబాటు ధరలలో పరికరాలు, సులభంగా అర్థమయ్యే సాంకేతిక శిక్షణ, మరియు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ఈ సమస్యలకు పరిష్కారం చూపవచ్చు.

పశు సంవర్ధక రంగంలో భారత ప్రభుత్వం చేపట్టిన కృత్రిమ మేధస్సు కొన్ని కార్యక్రమాలు: పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ (DAHD) 2024లో భారతదేశ పశు సంపద మరియు పాడి రంగాలను అభివృద్ధి చేయడానికి, ఉత్పాదకత మరియు ఖర్చు తగ్గించడంపై దృష్టి సారించి ముఖ్యమైన సాంకేతికతలను ప్రవేశపెట్టింది. ఇవి జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయి.

రాష్ట్రీయ గోకుల్ మిషన్ (Rashtriya Gokul Mission): ఈ మిషన్ కింద AI మరియు ఇతర సాంకేతికతలను ఉపయోగించి దేశీయ పశువుల జాతులను మెరుగుపరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మిషన్లో పశువుల సంరక్షణ మరియు ఉత్పత్తిని పెంచడానికి AI ఆధారిత డేటా విశ్లేషణను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.



జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం (National Animal Disease Control Programme - NADCP): ఈ కార్యక్రమంలో భాగంగా, AI మరియు డేటా విశ్లేషణతో పశువులలో వచ్చే అంటు వ్యాధులను అంచనా వేసి, వాటి వ్యాప్తిని నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమం కింద వ్యాధుల నివారణకు టీకాలు వేయడం మరియు డిజిటల్ పర్యవేక్షణ వంటివి చేస్తున్నారు.


స్వదేశీ లింగ నిర్ధారిత వీర్య కణాల సాంకేతికత (Indigenous Sex-Sorted Semen Technology): పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ (DAHD) "గౌసార్ట్" అనే టెక్నాలజీని ప్రారంభించింది. దీని ద్వారా లింగ నిర్ధారిత వీర్యపు డోసుల ధర రూ. 1000 నుంచి రూ. 250కి తగ్గింది. ఏటా కనీసం 10 లక్షల డోసుల ఉత్పత్తి లక్ష్యంతో, ఈ టెక్నాలజీ రైతుల ఆదాయాన్ని పెంచడానికి ఉపయోగపడుతుంది. ఈ ప్రక్రియలో వీర్య కణాలను (స్పెర్మ్) వాటి లింగ నిర్ధారిత క్రోమోజోమ్‌ల (X, Y) ఆధారంగా వేరు చేస్తారు. ఆడ దూడలు కావాలంటే 'X' క్రోమోజోమ్‌లు ఉన్న వీర్య కణాలను మాత్రమే ఎంపిక చేసి కృత్రిమ గర్భధారణకు ఉపయోగిస్తారు. ఈ టెక్నాలజీ వల్ల పాడి రైతులు ఎక్కువగా (దాదాపు 90% వరకు) ఆడ దూడలను పొంది పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చు. అలాగే, పనికిరాని మగ దూడల పెంపకం భారాన్ని తగ్గించుకోవచ్చు. ఇటీవల, భారతదేశం స్వయంగా ఈ సాంకేతికతను అభివృద్ధి చేయడం వలన ఖర్చు గణనీయంగా తగ్గింది.

యూనిఫైడ్ జీనోమిక్ చిప్ (Unified Genomic Chip): దేశీయ పశువుల జాతులకు అనుగుణంగా కొత్త జీనోమిక్ చిప్‌లు అభివృద్ధి చేయబడ్డాయి. ఆవుల కోసం "గౌ చిప్", గేదెల కోసం "మహిష్ చిప్" రూపొందించారు. ఇవి చిన్న వయసులోనే అధిక నాణ్యత కలిగిన ఎద్దులను గుర్తించి, జన్యుపరమైన అభివృద్ధిని వేగవంతం చేస్తాయి.

స్వదేశీ ఐవీఎఫ్ మీడియా (Indigenous IVF Media): దేశవ్యాప్తంగా ఉన్న బోవైన్ ఐవీఎఫ్ (In-vitro Fertilization) ప్రయోగశాలలకు మద్దతుగా, తక్కువ ఖర్చుతో కూడిన ఐవీఎఫ్ మీడియాను అభివృద్ధి చేశారు. ఇది దేశీయ జాతుల పునరుత్పత్తిని సులభతరం చేస్తుంది.

పశువుల ఉత్పత్తి గుర్తించదగిన వేదిక (Livestock Product Traceability Platform): నేషనల్ డిజిటల్ లైవ్ స్టాక్ మిషన్ కింద ఈ వేదికను ప్రారంభించారు. ఇది క్యూ ఆర్ కోడ్‌ల ద్వారా పాడి ఉత్పత్తులను పూర్తిగా ట్రాక్ చేయడానికి సహాయపడుతుంది. దీనివల్ల వినియోగదారులకు పారదర్శకత, ఉత్పత్తిదారులకు సామర్థ్యం పెరుగుతుంది.

పశు వైద్య సంరక్షణ మరియు వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు యొక్క పూర్తి సామర్థ్యాన్ని సాధించడానికి, సహకారాన్ని ప్రోత్సహించడం, పరిశోధనలో పెట్టుబడి పెట్టడం, నైతిక మార్గదర్శకాలను ఏర్పాటు చేయడం మరియు రైతులకు శిక్షణ ఇవ్వడం చాలా అవసరం. ■



ప్రతులకు:

రైతునేస్తం పబ్లికేషన్స్

'రైతునేస్తం', 6-2-959, దక్షిణ భారత హిందీ ప్రచార సభ కాంప్లెక్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004.
ఫోన్: 040-23395979, 9676 79 77 77

బ్రాంచి ఆఫీస్: పుల్లడిగుంట, కొర్నెపాడు పోస్ట్, పట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా.

BRUCELLOSIS - IMPACT ON ECONOMIC LOSSES & PUBLIC HEALTH

Dr. Lakshman Mekala, *Professor (Retd), PVNTVU, Hyderabad - 500 030.*

Introduction:

Brucellosis is a common global bacterial zoonosis caused by member of genus *Brucella* and is recognized as re-emerging and neglected tropical zoonotic disease in lower- and middle-income countries (LMICs), transmitted to humans by consumption of infected unpasteurized animal milk or through direct contact with infected animals, particularly aborted fetuses. Brucellosis is associated with significant morbidity that can lead to increased rate of spontaneous abortion in livestock and results in huge economic losses at rural India. The disease is partly owing to a lack of knowledge and a lack of investment in surveillance and control methods[1]. According to one survey[2] among 76 animal diseases and syndromes, brucellosis is ranked top ten diseases in terms of their impact on poor people. Human brucellosis is known by various names such as Remiing fever, Undulant fever, Cyprus fever, Crimean fever, Mediterranean fever, Malta fever, Goat fever, Gibraltar fever, or Rock fever. The bovine brucellosis is known as Melitococcosis, Bang's disease, Contagious abortion, Epizootic abortion, or 'Kandruveechunoiy' (Tamil), "Chudi eedchukupovudu (Telangana). *Brucella abortus* is the most commonly reported *Brucella* species in domestic animals and wild life. Because of the massive increase in worldwide trade in animal products, rapid deforestation, unplanned and unsustainable development, urbanization, intensive farming, migratory/nomadic animal husbandry, and greater foreign tours and travel, the zoonotic importance of brucellosis is growing[3]. Each year, around 500,000 new human cases of brucellosis are reported worldwide, making it the most common bacterial zoonosis. The global incidence of brucellosis ranges from 0.01 to 200 per 100,000 people. In India, human brucellosis prevalence varies across the states[4]. The number of patients with non specific clinical symptoms that were unreported is ten times higher. Thus, it is one of the most significant public health concern. Brucellosis can affect people of all ages and genders, and control in human relies on minimizing infection in animals through vaccination. As a result, the Indian government (GoI) launched the National AnimalDisease Control Programme (NADCP) in September 2019 with the goal of controlling brucellosis throughvaccination by 2025 and eradicating it by 2030.

Historical perspective:

1. 1863- First identified distinct clinical entity-island of Malta as Mediterranean fever.
2. 1886, Sir David Bruce, Hughes, and Sir Themistocles Zammit characterized the condition.
3. 1887-*B. melitensis* first isolated from human spleen who died due to Malta fever.
4. 1897- Bernhard Bang discovered *B. abortus* (Undulant fever in human, abortions in cattle).
5. 2006 - Carmicheal and Bruner discovered *B. canis* from dogs. *B. pinnipedialis* and *B. cetia*re newer *Brucella* that have been isolated from marine mammals in the last decade and could pose a future zoonotic concern (McDonald *et al.,* 2006).
6. 2008-*B.suis,* (Traum and Huddleson) in swine.
7. 2008-Stoenner and Lackman & Manturand Amarnath isolated *B. neotomae* from rats
8. 2008 - *B. microti* has been found in terrestrial animals (Scholz *et al.,*).

Economic Impact (Losses):

The annual economic losses due to brucellosis in different livestock species in India were estimated on the basis of secondary seroprevalence data collected from published peer-reviewed literature and government reports. Meta-analysiswas carried out to arrive at the pooled prevalence of Bovine brucellosis. Various components of losses included in the study were reproductive losses due to various reasons like to abortions and increased infertility, production losses, mortality losses in aborted animals and draught power losses. Simple mathematical models was developed to estimate the component wise losses, which were arrived at INR 9212 crore[5]. Authors have taken keen interest to take into account the possibility of variation and uncertainty in various epidemiological and economic parameters, a sensitivity analysis was also carried out by considering two different scenarios, that is, pessimistic and optimistic. In the pessimistic scenario, annual losses were estimated up to INR 19,041 crore, while in the optimistic scenario these are restricted to INR 3169 crore. The Benefit cost ratio (BCR) of brucellosis control through vaccination, underdifferent scenarios, implied economic feasibility of vaccination against brucellosis. The aforesaid study revealed that Brucellosis, from policy perspective, is one of the most important diseases when it comes to mitigating losses due to diseases in dairy animals.

In another study[6] it was estimated that a total of US$ 3.4 billion is lost dueto brucellosis annually. In cattle and buffalo, the median production losses owing to abortions, temporary infertility, and sterility in mature animals is estimated to be US$ 735.7 million and US$ 985.4 million, respectively. The loss in meat and milk results in losses of up to US$ 292.9 million and US$ 557.1 in cattle and buffalo. A median lossof 185.4 million and 210.8 million is estimated to occur due to death of adult animals and perinatal mortality in cattle and buffalo, respectively. The disease was responsible for a loss of US$ 6.8 per cattle, US$18.2 per buffalo, US$0.7 per sheep, US$ 0.5 per goat and US$0.6 per pig in India. Need to be

focused by different institutions and Government organizations on latest economic losses and zoonotic importance.

Taking into account the importance of this disease, Department of Animal Husbandry and Dairying, Ministry of Agriculture and Farmers' Welfare (GoI) launched National Control Programme on Brucellosis in August 2010, with the provision of 100% assistance to the states and union territories for mass screening, followed by vaccination in areas where incidence of the disease is high. During 12th five-year plan, the programme was renamed as Brucellosis Control Programme (Brucellosis-CP). The Brucellosis-CP envisages vaccination of female calves between 6 and 8 months in all the states. Considering the importance of both Foot-and-MouthDisease (FMD) and brucellosis, a new targeted programme, NADCP for eradicating FMD and brucellosis' was launched in September 2019. The programme has two major componentsto control diseases by 2025 and eradication by 2030.

Zoonotic / public health significance & preventive measures:

One of the review[7] highlighted that human brucellosis constitutes a major public health issue in India, with higher prevalence in rural areas and among individuals with occupational exposure to livestock or animal products. Males are most affected; however, findings on gender susceptibility remain inconsistent, warranting further investigation.

1. Prevalence of human Brucellosis in different states in India:

Brucellosis is a major public health concern worldwide with a prevalence of 10/1 lakh population. Although brucellosis is endemic in several countries it goes under diagnosed and under reported. The diverse presentations of brucellosis have led clinicians a challenge in its diagnosis and management. Musculoskeletal manifestation and lesions of spine are the common focal manifestation of brucellosis. Differentiating *Brucella* spondylitis from tubercular spondylitis is a clinical challenge[8]. Authors have highlighted the prevalence of brucellosis, the need, and method for early diagnosis and management to prevent disability and mortality. According to aforementioned review state wide prevalence (%) is: Kashmir (0.8), Delhi (0.9), Kerala (1.6), Pondicherry (3.27), Odessa (6.5), Uttar Pradesh(6.8), Gujarat(8.5), Andhrapradesh (11.51), Maharashtra (19.83), Punjab (26.6) and Karnataka (7.0).

2. Points to be considered to curtail its spread at filed level:

1. Do not consume raw or unpasteurized dairy products: This includes milk, cheese, and ice cream, as the bacteria can be present in these products.
2. Do not eat undercooked meat: Cook meat thoroughly to safe internal temperatures.
3. Do not handle raw meat without proper hygiene: Wash your hands and any surfaces or utensils that came into contact with raw meat to prevent cross contamination.

c. Things not to do (For high-risk individuals):

Individuals such as farmers, veterinarians, butchers, hunters, and those working in slaughterhouses or medical labs need to take extra precautions.

1. Do not handle animals or animal tissues with bare hands: Always wear protective gear, including gloves, goggles, and aprons.
2. Do not handle sick animals without appropriate gear: Wear protective clothing when dealing with sick animals or their bodily fluids and tissues.
3. Do not handle animal waste improperly: Wear protective clothing when disposing of animal waste or biological materials.

d. General precautions:

1. Wash your hands frequently: Especially after handling animals, their products, or cleaning animal environments.
2. Keep sick animals separate: Separate sick animals from healthy ones to prevent the spread of the disease.
3. Seek medical attention if you suspect exposure: Inform your healthcare provider if you have had contact with infected animals or products, even if you don't have symptoms, for monitoring and potential treatment.

References:

1. Sambu, R.M., Mathew, C., Nonga, H.E., Lukambagire, A.S.,Yapi, R.B., Akoko, J., and Kazwala, R.R.,(2021). Circulating *Brucella* species in wild animals of the Serengeti ecosystem,Tanzania. *One Health Outlook*.**3:** 1-9.
2. Ghanbari, M.K., Gorji, H.A., Behzadifar, M., Sanee, N., Mehedi,N. and Bragazzi, N.L.,(2020). One health approach to tacklebrucellosis: A systematic review. *Trop. Med. Health* **48:** 1-10.
3. Khurana, S.K., Sehrawat, A., Tiwari, R., Prasad, M., Gulati, B.,Shabbir, M.Z., and Chaicumpa, W., (2021). Bovine brucellosis - acomprehensive review. *Vet. Q.* **41:** 61-88.
4. Ghugey, S.L., Setia, M.S., and Deshmukh, J.S.,(2021). Human brucellosis: Seroprevalence and associated exposure factors amongthe rural population in Nagpur, Maharashtra, India. *Fam. Med.Prim. Care Rev.* **10:** 1028.
5. Bardhan, D., Kumar, S., Verma M.R. and Bangar Y.C., (2020): Economic losses due to brucellosis in India. *Indian j. Comp. Microbiol. Immunol. Infect. Dis.***41 (1):** 19-30.
6. Singh, B.B., Dhand, N.K. and Gill, J.P.S.,(2015). Economic losses occurring due to brucellosis in Indian livestock populations.*Prev. Vet. Med.* **119:** 211-215.
7. Dhanashree,V.M., Tushar N. N., Yogesh, A.B., Ajit, D.S., Jitesh, S. K., Simmi, T.,(2025): Epidemiology of Human Brucellosis in India: A Systematic Review. *J. Vector Borne Dis*. And doi: 10.4103/jvbd.jvbd_235_24. Online ahead of print.
8. Kamath, V., Sheeba, R., Markanday, K., Brucellosis (2023): A neglected endemic zoonosis. APIK *J. Int Med.* **11:**244-249. ■

Current Challenges of New Castle Disease, it's Prevention and Control

Dr. M.A. Mujeeb Ather, Former Deputy Director (Pathologist), Disease Investigation Wing, Veterinary Biological Research Institute, Hyderabad

Introduction:

The occurrence of disease problems of poultry in India and their relative importance have been related to difference of Climate, method of management, levels of development of poultry.

A recent study has identified several problems responsible for reduction in productivity of birds due to low poultry health *(Infections like ND, IB, AI, ILT etc.,are dominant).*

Effective prevention and control of the diseases is the need of the hour. There is a need for establishing and vigorously following *strict bio-security* measures on the poultry farms. ND is a highly contagious viral disease affecting *poultry's respiratory, nervous and digestive systems***.** The disease occurs in multiple pathotypes *lentogenic (Mild), mesogenic (Moderate) and Velogenic (Severe)***.** In India, multiple genotypes including **G2, G7 and G13b** are circulating, often co-existing in thesame region.

Field Challenges: Outbreaks are frequent during grower and early laying phases due to falling titres or improper vaccination. Common clinical signs include *torticollis (twisted neck), drop in egg production, and mis-shaped eggs.* Vaccine failure often linked to genotype mismatch (e.g., using G2-only vaccines in G7/G13b-prevalent zones). An economically devastating, highly contagious poultry pathogen. NDV represents a bigger drain on the world's economy than any other animal virus. NDV has been recorded to infect > 236 species of birds worldwide The virus survives for long periods at ambient temperature, especially in faeces and *can persist in houses (in faeces, dust etc.) for up to 12 months. NDV is endemic in India and reports of frequent disease outbreaks are common in spite of strict vaccinations.*

Based on their fusion protein sequences, NDV strains are classified into two classes, I &II. Allclass I strains belong to a single genotype.

The class II strains are categorized into eighteen genotypes based on their genetic differences and include avirulent, mesogenic and Velogenic strains

Genotype VII: The identification of new genotypes over the last few decades highlights that NDV is constantly evolving and some of these genotypes, including genotype VII, ask for a stronger immunity to avoid ND outbreaks. It is a *Velogenic strain* according to the F protein amino-acid motif which causes hemorrhages, reduced egg production, intestinal lesions, and neurological symptoms with high mortality. NDV genotype VII was first identified in Egypt in 2011.

In many countries, novel genotype VII displayed marked virulence and wide tissue tropism. Moreover, it was heavily shed from oral and cloacal secretions with an elevated infection and replication potential, suggesting its quick spread across geographic zones.

In a recent study, combined inactivated Lasota and Genotype VII vaccine was found to be effective in reducing virus shedding.

Genotype XIII: All the viruses belonging to genotype XIII are virulent and mostly isolated from chickens. Spread of infection from poultry to wild birds has also been recorded. The most ancestral strain of genotype XIII was isolated in India from a cockatoo bird in 1982. To date five sub-genotypes of genotype XIII viruses, **XIIIa, XIIIb, XIIIc, XIIId** & **XIIIe**, have been identified. It is now known that genotype XIII viruses are currently prevalent in India and there are reports of circulation of genotype XIII variant. These reports suggest genotype XIII viruses are evolving rapidly. Analysis of the fusion protein sequences by phylogenetic tree using maximum likelihood method grouped all the seven isolates of this study within genotype XIII viruses of class II NDV.

Transmission: Inhalation (airborne), Ingestion (contaminated feed and water),movement of live birds and other animals, movement of people and equipment, movement of poultry products.

Symptoms: Incubation period 2 to 5 days (average 5-6 days), Velogenicform, Mesogenic formLentogenic form, Asymptomatic form.

Velogenic; Sudden appearance with heavy mortality, Increases respiration and weakness, Greenish diarrhoea, Reduced egg production with weak & shell less eggs, Muscular tremors and torticollis, Paralysis of legs and wings, Opisthotonos, Prostration and death

Mesogenic form; Respiratorydistress, Drop in egg production with weak / shell less eggs, Nervous symptoms may occur but are not common, Low mortality


Lentogenic form: In young chicken – respiratory distress, Usually do not cause disease in adults

Asymptomatic form: No clinical signs, Recognized by serological tests

Gross Lesions: Haemorrhagic lesions on the papillae of the proventriculus, caeca and small intestines, congestion of trachea, presence of egg yolk in the abdominal cavity.

Pathogenesis: Virus entry- via mucosa; multiplies in epithelium, 1st viremia-spreads to organsMultiplication in spleen, 2nd viremia, Multiplication in all organs-respiratory/intestinal/CNS, Virus shedding - Faeces





Spleen- enlarged with necrotic foci
Proventriculus- haemorrhages on the papillae

Prevention of ND infection: Quarantine, Biosecurity, All-in / All-Out Production, Preventing Immune suppression, Vaccination.

Vaccination: A combination of live and inactivated (killed) vaccines in vaccination schedule is useful in conferring solid immunity against ND in chicken.

NDV vaccines and Immunity: An Ideal NDV vaccine, Produce the same immune protection which usually follows natural infection but without causing diseases. Generate Long–lasting immunity**,** Interrupt spread of infection.

